# పరబ్రహ్మోపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

ఈ పరబ్రహ్మోపనిషత్తు అధర్వణవేదానికి చెందినది. ఋగ్యజుస్సామాధర్వణాలలో నాలుగవ వేదము యజ్ఞానుష్ఠానంలో ప్రముఖపాత్ర వహిస్తుంది. దీనికి బ్రహ్మవేదమని కూడా పేరుంది. అంటే యజ్ఞంలో ఈ వేదాన్ని అధ్యయనం చేసినవారికి బ్రహ్మస్థానం దక్కుతుంది. అటువంటి ఈ అధర్వవేదానికి సంబంధించిన పరబ్రహ్మోప నిషత్తులో, సమస్తలోకాలనూ సృజించిన,సమస్తవేదాన్త గ్రంధాలలోనూ మహర్షులచేత, ఆచార్యులచేతనూ సదా చర్చించబడే తత్వమేద్రతే ఉన్నదో, ఆ పరబ్రహ్మ నివాసముండే బ్రహ్మలోకానికి చేరేదెవరోఎటువంటి సాధన చేయువారు ఆ బ్రహ్మలో సుప్రతిష్ఠతులౌతారో, వారిలక్షణాలేమిటో, వారి ఆశ్రమాలేవో, వాటి స్థాయిలెన్నో, అవన్నీ తెలుపబ డుతున్నాయి.

**పరబ్రహ్మోపనిషత్తు యొక్క స్వరూపము**

ఈ పరబ్రహ్మోపనిషత్తు యొక్కస్వరూపము మిగిలిన ఉపనిషత్తుల స్వరూపానికి భిన్నమైనది. ఉపనిషత్తులలో కొన్ని మంత్రాత్మకములుగానూ ఉంటాయి. కానీ ఈ పరబ్రహ్మోపనిషత్తు మంత్రములతోనూ, శ్లోకములతోనూ, అలాగే గద్యలతోనూ నిండి ఉంటుంది. మంత్రములు ఆరంభంలోనూ అంతంలోనూ కనిపిస్తాయి. వాటినే శాంతిమంత్రము లంటున్నాము. భద్రం కర్ణేభిః అనేది శాంతి మంత్రము. ఈ శాంతిమంత్రాన్ని పఠించకుండా ఈ ఉపనిషత్తును ఆరంభించకూడదు, దీన్ని పఠించకుండా ఉపనిషత్తును ముగించనూ కూడదు అన్నది మహర్షులు విధించిన నియమము. ఉపాసన చేయువారికి ఎటువంటి ఇబ్బందులూ కలుగక సర్వాంగీణమైనటువంటి శ్రేయస్సులూ లభించడం కోసం ఋషులచేత ఏర్పాటు చేయబడినదే ఈ నియమం.

## శాంతిమంత్రం యొక్క తాత్పర్యం

పరబ్రహ్మోపనిషత్తుకి ఆద్యంతాలలో ఉచ్చరించబడే ఈ శాంతిమంత్రం ఎంతో శక్తిమంతమైనది. తీవ్రమైన అనారోగ్యములూ, దుర్భరమైన మానసికవ్యథలా మనుషులను ముప్పరిగొన్నప్పుడు నియతసంఖ్యలో, శుచిగా సంకల్పపూర్వకంగా దీనిని జపించినట్లైతే తప్పక ఉపశమనం లభిస్తుందన్నది అనుభవజ్ఞులైన ఉపాసకుల అభిప్రాయం. లోకాలను క్రమం తప్పకుండా నడిపించడంకోసమై పరబ్రహ్మచేత నియుక్తులైన ప్రత్యక్షపరోక్ష దేవతలైన దేవాధిపతిఐన ఇంద్రుడు, సూర్యుడు, బృహస్పతి, మొదలైన వారు నేరుగా ఈ మంత్రంద్వారా జపించబడు తున్నారు. అలాగే పరబ్రహ్మ మనకొసగిన మన శరీరంలోని సకలావయములూ వాటివాటి పనితీరును సక్రమంగా నిర్వర్తించి మమ్ములను శతాయుష్కులుగా చేసి ఆయువు ఉన్నంతకాలమూ సృష్టిని నడిపించే దేవతలకు సంతోషం కలిగే విధంగా అందరికీ హితకరములైన సత్కర్మలను చేస్తూ గడిపేవిధంగా మా శరీరములను పుష్టిగా ఉంచండి దేవతలారా అన్న లోతైన భావం తెలుస్తుందీ శాంతిమంత్రంలో.

## ఈ ఉపనిషత్తులోని పృచ్ఛకులు – ఉపదేశకులు

సాధారణంగా ఉపనిషత్తులలోని రహస్యములు ఎవరో ఒకరు మరెవరో ఒకరిని గురువుగా ఆశ్రయించి ప్రార్థించగా ఆ గురువులు ఉపదేశించగా వెలుగులోకి వచ్చినవి. అలాగే ఈ పరబ్రహ్మోపనిషత్తులోని రహస్యము వినయశీలి ఐన శౌనకమహర్షి అంగిరసగోత్రంలో పుట్టిన అథర్వవేదప్రచారకుడైన పిప్పలాదమహర్షిని ఆశ్రయించగా ఆయన శౌనకునకు ఉపదేశిస్తే వెలుగు చూసినది. మొదట వీరిద్దరిమధ్యసాగిన సంవాదం ప్రశ్నోత్తరాలుగా ఒక పదిపంక్తులు గద్యరూపంలో సాగుతుంది. తదుపరి గురువైన పిప్పలాదుడు చెప్పే విషయమే పదిహేను శ్లోకాలుగా సాగుతుంది.

ఇందులోనివిషయము

లోకమంతటా వ్యాపించి ఉండే బ్రహ్మంచేత సృజించబడిన విడివిడిగానూ, కలిసి ఉండే పదార్థములనీ బ్రహ్మములోనికి ఏవిధంగా చేరుతున్నాయి.? ఆ బ్రహ్మముయొక్క మహిమ ఎటువంటిది? ఆయన యొక్క స్వరూపం ఏమిటి? మొదలైన సందేహములను వెలిబుచ్చుతున్నాడు. సత్ అనబడు పరబ్రహ్మము పది ప్రాణ వాయువులను ఆయాప్రాణులకు ఆయా అవయవములకు అవసరమైన గ్రహణ శక్తిని ప్రసాదించి సుఖంగా జీవించేటట్టు చేస్తుంది. తాను మాత్రం తాను సృష్టించిన ప్రాణులవలె పాంచభౌతికశరీరంతోనూ సత్త్వరజస్తమోగుణాలతోనూ, ప్రాణాదిషోడశ కళలతోనూ కాకుండా గుణాతీతమై, కళాతీతమై, శుభ్రమై, అక్షరమై, అవినాశమే ప్రకాశిస్తూ ఉంటుంది. ఆ బ్రహ్మమే సత్యము. అదియే సమస్తజీవ సమూహమునూ నిర్మించి, నడిపించి, ఆజీవనసమూహం యొక్క బంధమోక్షముల విషయంలో కర్తగా నిలుస్తూ నిర్మకము అని పిలువబడుతున్నది. నిర్మకము అనగా నిర్మించునదనియర్థము.

పరబ్రహ్మము — సద్విద్య

సమస్తవస్తుజాతమునూ నిర్మించుటచేత నిర్మకమని పిలువబడే పరబ్రహ్మమే పరమాత్మ. ఆ పరమాత్మవల్లనే మోక్షమును పొందగోరువారికి ముముక్షువులకు అందుకు అడ్డుగా ఉండే ఆవిద్యను (అజ్ఞానమును) నశింపజేసే తద్వారా ముముక్షువులు సద్విద్యను (జ్ఞానమును) పొందదానికి యోగ్యులుగా మలచి, తద్వారా వారు శుద్ధసత్వస్వరూపమైన పరమాత్మయొక్క సాక్షాత్కారాన్ని పొందేవిధంగా చేస్తుంది పరబ్రహ్మము. ఆ పరబ్రహ్మము తనస్థానంలో తాను కదలకుండా ఉంటూ వ్యక్తులకు సహజలక్షణమైన కర్మలను వారు చేస్తూండగా ఆయాకర్మలకు అనుగుణమైన ఫలితములను వారికి అందిస్తూ ఉంటాడు.వివిధరూపములైన జన్మలకు కర్మలే కారణమని తెలుసున్నజ్ఞానులు కర్మలయొక్క మర్మములను గుర్తెరిగి కర్మలను ఆచరిస్తారు. అటువంటివారు చిత్తశుద్ధికొరకై తాము ఆచరించే కర్మలను భగవంతుడి

ఆరాధనారూపంగా నిర్వహిస్తూంటారు. మరికొంతమంది మునులు తమలో పరబ్రహ్మను భావిస్తూ ఉచ్చనీచరూపములైన కర్మలపర్యవసానాన్ని గ్రహించి బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్యాసాశ్రమరూపాలైన నాలుగు ఆశ్రమాలకు అనురూపమైన కర్మలను నిష్కామంగా ఆచరిస్తుంటారు. వారు ఏ పని చేస్తున్నా బ్రహ్మమందే ఏకదృష్టిని కలిగి ఉంటారు. కర్మలచే వారు ఆకర్షింపబడక, కర్మజాలం చేత బాధింపబడనివారై అంతమున ముక్తిని పొందుతారు.

## త్రిపాద్బ్రహ్మము — చతుర్విధప్రాణములు–నాడీచతుష్టయము–అవస్థాత్రయము

త్రిపాద్బ్రహ్మమును పొందదగిన ఉపాయములను పిప్పలాదుడు ఈ విధంగా కొనసాగిస్తున్నాడు. జీవునియొక్క ప్రాణము విశ్వాదితురీయాన్తభేదములతో నాలుగు విధాలుగా ఉంటుంది. వాటికి ఉపోద్బలకంగా పనిచేసే శరీరంలోని నాడులు కూడా నాలుగురకాలుగా ఉంటాయి.1.రమా 2.అరమా 3.ఇచ్ఛా 4.పునర్భవా అనే పేర్లతో ఆ నాలుగు నాడులు వ్యవహరించబడుతున్నాయి. వీటిలో రమ అరమ అనబడు రెండు నాడులను ఆలంబనగా చేసుకుని మిగిలిన నాడులగుండా జీవుడు ఆకాశంలో శ్యేనపక్షి ఏవిధంగా ఐతే ఎగురుతూ తనగూటికి చేరివిశ్రాంతిని పొందుతుందో ఆవిధంగా జాగ్రత్త స్వప్నావస్థలను దాటి సుషిప్తి అనబడు అవస్థకు చేరి విశ్రాంతిని పొందుతాడు. జీవుడు సాధారణంగా జాగ్రదవస్థయందు సంచరించదుంతెలిసిందే, కానీ సుషుప్తావస్థయందు కూడా సంచరిస్తాడట. అమృత స్వరూపమైనదేవత శరీరమంతా వ్యాపించి, హిరణ్మయ పరకోశమందు, అనగా హృదయాకాశమందు రమ మొదలైన నాడీత్రయమును ఆశ్రయంగా చేసుకుని సంచారం చేస్తాడు. ఇక ఆ దశను పొందిన జీవుడికి మిగిలిన లక్ష్యం త్రిపాదబ్రహ్మమే.

## పరబ్రహ్మ నాలుగు అవస్థలు

పరబ్రహ్మ నాలుగు అవస్థలద్వారా తెలియబడుతున్నాడు. ఆ నాలుగు అవస్థలు — జాగ్రత్త 1.స్వప్న 2.సుషుప్త 3.తురీయ 4.అవస్థలు ఇలా చతురవస్థారూపమైన

బ్రహ్మను నాలుగురకాలైన 1.ఆహవనీయ 2.గార్హపత్య 3.దక్షిణ 4.సభ్య అనబడు అగ్నులతో సమానంగా భావించాలి యథాశక్తి. అలాగే ఆపరబ్రహ్మయందు ముందు చెప్పిన నాలుగు అవస్థలయందునూ నలుగురు దేవతలను ధ్యానించాలి. క్రమంగా 1. జాగ్రదవస్థయందు బ్రహ్మను 2. స్వప్నావస్థయందు విష్ణువునూ 3. సుషుప్తావస్థయందు రుద్రుడినీ 4. తురీయోవస్థయందు అక్షరచిద్రూపబ్రహ్మనూ ధ్యానించాలి. పంచపాద్బ్రహ్మకంటే వేరైనదేదీలేదు. చతుష్పాద ఆతర్వర్తియైన జీవబ్రహ్మయొక్క స్థానములు నాలుగు. అవి 1. నాభి 2. హృదయము 3. కంఠము 4. మూర్ధ అనగా శిరస్సు. ఈ విధమానటువంటి జీవబ్రహ్మయొక్క యజ్ఞోపవీతస్వరూపము బ్రహ్మకు సూచనగా చెప్పబడుతున్నది. త్రిమూర్తులు, త్రికాలములు, త్రిగుణములు, సూర్యచంద్రాగ్నులు, త్రికరణములు మొదలైన షణ్ణవతితత్త్వాలకు సృష్టియందలి 96 ప్రధానతత్త్వములకు ప్రతీక అయిన యజ్ఞోపవీతము బ్రహ్మకు,బ్రహ్మజ్ఞానికి లక్ష్యము. ఇది రెండురకములు.

### బ్రహ్మము – యజ్ఞోపవీతము

జీవబ్రహ్మకూ పరబ్రహ్మకూ మధ్యగల సంబంధాన్ని తెలిపే యజ్ఞోపవీతం ఆంతరికం బాహ్యం అని రెండువిధాలు. శ్రౌతస్మార్తనిత్యకర్మానుష్ఠానం, వేదాధ్యయనం చేసే బ్రహ్మచారులు, గృహస్థులు ధరించేది బాహ్యయజ్ఞోపవీతం, సర్వసంగపరిత్యాగులై సర్వత్రాబ్రహ్మమునే చూసే సన్యాసులు ధరించేది ఆంతరిక యజ్ఞోపవీతం.వీరికి బైటశరీరంపై యజ్ఞోపవీతమును ధరించవలసిన నియమం లేదు. వీరు శిఖనుకూడా ధరించక పూర్తి ముండనము చేయించుకుంటారు. వీరు జ్ఞానశిఖనూ, జ్ఞానయజ్ఞోపవీతమునూ, జ్ఞాననిష్ఠనూ కలిగి ఉంటారు.

### ఉపసంహారం

**పునర్జన్మనివృత్యర్థం మోక్షస్యాహర్నిశం స్మరేత్।**
**సూచనాత్ సూత్రమిత్యుక్తం సూత్రం నామ పరం పదమ్।**

అని వర్ణాశ్రమధర్మాలలోని ఒకటైన యజ్ఞోపవీతధారణ పరమోత్కృష్టమైనది. పరబ్రహ్మను సూచించేది. పరబ్రహ్మస్థానాన్ని కలిగినది. యజ్ఞోపవీతములు ధరించువారు బ్రహ్మజ్ఞానులై తత్త్వ విదులై, లోకానికి జన్మస్థార్ధకతను తెలిపి జనులను జ్ఞానోన్ముఖులనూ, మోక్షోన్ముఖులనూ చేయగలరు. జంతుభిన్నమైన ఇంగితసహిత జన్మను పొందిన మానవులు ఆ మానవులయందునూ వివిధానుష్ఠానములద్వారా పరబ్రహ్మతత్త్వమును తెలుసుకోదగిన బ్రాహ్మణజన్మ దుర్లభమైనది. ఒకసారి బ్రాహ్మణ జన్మనెత్తిన తరువాత మనిషికి తప్పనిసరిగా చేయవలసిన విదులనేకం ఉంటాయి. అవన్నీ కూడా ఉపనయనంతోనే మొదలౌతాయి. అక్కడినుండి బ్రహ్మచర్యం మొదలై వేదశాస్త్రములనధికరించి గృహస్థుడై గృహ్యధర్మాలను నిర్వహించి, ఒక్కొక్క బంధముపై మమకారమును వీడి చివరికి బ్రహ్మోపాసన చేసి మోక్షమును పొందుటకు యోగ్యమైన సన్యాసాశ్రమమును శాస్త్రప్రకారం స్వీకరించి చివరికి ముక్తిని పొందడంతో మానవజన్మ బ్రాహ్మణజన్మ పరిపూర్ణమౌతుంది. ఈ పరబ్రహ్మోపనిషత్తు పిప్పలాద–శౌనక సంవాద రూపంగా మనకు తెలుపుతున్నది. అదేవిషయము జీవబ్రహ్మకూ, పరబ్రహ్మకూ గల లక్షణాలనూ తెలుపుతుంది. ఈ పరబ్రహ్మోపనిషత్తును అధ్యయనం చేసినవారికి బ్రహ్మ జ్ఞానానికవసరమైన సాధనాజ్ఞానం తప్పక కలుగుతుంది.

స్వస్తి

# పరబ్రహ్మోపనిషత్

శ్లో. పరబ్రహ్మోపనిషది వేద్యాఖండసుఖాకృతి ।
పరివ్రాజకహృద్ధేయం పరితత్త్రైపదం భజే ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

## అథ పరబ్రహ్మోపనిషత్ ప్రారంభః

**హరిః ఓం**

అథ హైనం మహాశాలః శౌనకోఽఙ్గిరసం భగవంతం పిప్పలాదం విధివదుపసన్నః పప్రచ్ఛ దివ్యే బ్రహ్మపురే కే సంప్రతిష్ఠితా భవంతి. కథం సృజ్యంతే. నిత్యాత్మన ఏష మహిమా. విభజ్య ఏష మహిమా విభుః. క ఏషః. తస్మై స హోవాచ. ఏతత్సత్యం యత్ప్రబ్రవీమి బ్రహ్మవిద్యాం వరిష్ఠాం దేవేభ్యః ప్రాణేభ్యః. పరబ్రహ్మపురే విరజం నిష్కలం శుభమక్షరం విరజం విభాతి. స నియచ్ఛతి మధుకరః శ్యేవ వికర్మకః. అకర్మా స్వామీవ స్థితః. కర్మతరః కర్షకవత్ఫలమనుభవతి. కర్మమర్మజ్ఞాతా కర్మ కరోతి. కర్మమర్మ జ్ఞాత్వా కర్మ కుర్యాత్. కో జాలం విక్షిపేదేకో నైనమపకర్షత్యపకర్షతి. ప్రాణదేవా- శ్చత్వారః. తాః సర్వా నాడ్యః సుషుప్తశ్యేనాకాశవత్. యథా శ్యేనః ఖమాశ్రిత్య యాతి స్వమాలయం కులాయం. ఏవం సుషుప్తం బ్రూత. అయం చ పరశ్చ స సర్వత్ర హిరణ్మయే పరే కోశే. అమృతా హ్యేషా నాడీ త్రయం సంచరతి. తస్య త్రిపాదం బ్రహ్మ. ఏషాత్రేష్య తతోఽనుతిష్ఠతి. అన్యత్ర బ్రూత. అయం చ పరం చ సర్వత్ర

హిరణ్మయే కోశే. యథైష దేవదత్తో యష్ట్యా చ తాడ్యమానో నైవైతి. ఏవమిష్టాపూర్తకర్మశుభాశుభైర్న లిప్యతే. యథా కుమారకో నిష్కామ ఆనందమభియాతి. తథైష దేవః స్వప్న ఆనందమభియాతి వేద ఏవ పరం జ్యోతిః. జ్యోతిషామా జ్యోతిరానందయత్యేవమేవ. తత్పరం యచ్చిత్తం పరమాత్మానమానందయతి. శుభ్రవర్ణమాజాయతేశ్వరాత్. భూయస్తేనైవ మార్గేణ స్వప్నస్థానం నియచ్ఛతి. జలూకాభావ వద్యథా–కామమాజాయతేశ్వరాత్. తావతాత్మానమానందయతి. పరసంధి యదపరసంధీతి. తత్పరం నాపరం త్యజతి. తదైవ కపాలాష్టకం సంధాయ య ఏష స్తన ఇవావలంబతే సేంద్రయోనిః స వేదయోనిరితి. అత్ర జాగ్రతి. శుభాశుభాతిరిక్తః శుభాశుభైరపి కర్మభిర్నలిప్యతే. య ఏష దేవోఽన్యదేవాస్య సంప్రసాదోఽన్తర్యామ్యసంగచిద్రూపః పురుషః. ప్రణవహంసః పరం బ్రహ్మ. న ప్రాణహంసః. ప్రణవో జీవః. ఆద్యా దేవతా నివేదయతి. య ఏవం వేద. తత్కథం నివేదయతే. జీవస్య బ్రహ్మత్వమాపాదయతి. సత్త్వమథాస్య పురుషస్యాంతః శిఖోపవీతత్వం బ్రాహ్మణస్య. ముముక్షోరంతః శిఖోపవీతధారణం. బహిర్లక్ష్య మాణశిఖాయజ్ఞోపవీతధారణం కర్మిణో గృహస్థస్య. అంతరుపవీతలక్షణం తు బహిస్తంతువదవ్యక్తమంతస్తత్త్వమేలనం. న సన్నాసన్న సదసద్భిన్నాభిన్నం న చోభయం. న సభాగం న నిర్భాగం న చాప్యుభయరూపకం. బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానం హేయం మిథ్యత్వకారణాదితి. పంచపాద్బ్రహ్మణో న కించన. చతుష్పాదంతర్వర్తినోఽన్తర్జీవ బ్రహ్మణశ్చత్వారి స్థానాని. నాభిహృదయకంఠమూర్ధసు జాగ్రత్స్వప్న సుషుప్తితురీయావస్థాః. ఆహవనీయగార్హ పత్యదక్షిణ సభ్యాగ్నిషు. జాగరితే బ్రహ్మా స్వప్నే విష్ణుః సుషుప్తౌ రుద్రస్తురీయమక్షరం చిన్మయం. తస్మాచ్చతురవస్థా. చతురంగులవేష్టనమివ షణ్ణవతితత్త్వాని తంతువద్విభజ్య తదా హితం త్రిగుణీ కృత్య ద్వాత్రింశత్తత్త్వనిష్కర్షమాపాద్య జ్ఞానపూతం త్రిగుణస్వరూపం త్రిమూర్తిత్వం పృథగ్విజ్ఞాయ నవబ్రహ్మాఖ్యనవగుణోపేతం జ్ఞాత్వా నవమానమితస్త్రిగుణీకృత్య

సూర్యేంద్వగ్నికలా స్వరూపత్వేనైకీ కృత్యాద్యంతరేకత్వమపి మధ్యే త్రిరావృత్య బ్రహ్మవిష్ణుమహేశ్వరత్వమనుసంధాయాద్యంతమేకీకృత్య చిద్గ్రంథావద్వైతగ్రంథిం కృత్వా నాభ్యాదిబ్రహ్మబిలప్రమాణం పృథక్ పృథక్ సప్తవింశతితత్త్వ సంబంధం త్రిగుణోపేతం త్రిమూర్తిలక్షణలక్షితమప్యేకత్వమాపాద్య వామాంసాదిదక్షిణకంఠ్యంతం విభావ్యాద్యంతగ్రహ సంమేలనమేకం జ్ఞాత్వా మూలమేకం సత్యం మృణ్మయం విజ్ఞాతం స్యాద్వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యం. హంసేతి వర్ణద్వయేనాంతః శిఖోపవీతిత్వం నిశ్చిత్య బ్రాహ్మణత్వం బ్రహ్మధ్యానార్హత్వం యతిత్వమలక్షితాంతః శిఖోపవీతిత్వ మేవం బహిర్లక్షితకర్మశిఖా జ్ఞానోపవీతం గృహస్థస్యాభాసబ్రాహ్మణత్వస్య కేశసమూహశిఖా ప్రత్యక్షకార్పాసతంతుకృతోపవీతత్వం చతుర్గుణీకృత్య చతుర్వింశతితత్త్వాపాదనతంతుకృత్త్వం నవతత్త్వమేకమేవ. పరంబ్రహ్మ తత్ప్రతిసరయోగ్యత్వాద్బహుమార్గప్రవృత్తిం కల్పయంతి. సర్వేషాం బ్రహ్మాదీనాం దేవర్షీణాం మనుష్యాణాం మూర్తిరేకా. బ్రహ్మైకమేవ. బ్రాహ్మణత్వమేకమేవ. వర్ణాశ్రమాచారవిశేషాః పృథక్పృథక్ శిఖావర్ణాశ్రమిణామేకకైవ. అపవర్గస్య యతేః శిఖాయజ్ఞోపవీతమూలం ప్రణవమేకమేవ వదంతి. హంసః శిఖా. ప్రణవ ఉపవీతం. నాదః సంధానం. ఏష ధర్మో నేతరో ధర్మః. తత్కథమితి. ప్రణవహంసో నాదస్త్రివృత్సూత్రం స్వహృది చైతన్యే తిష్ఠతి త్రివిధం బ్రహ్మ. తద్విద్ధి ప్రాపంచికశిఖోపవీతం త్యజేత్. సశిఖం వపనం కృత్వా బహిఃసూత్రం త్యజేద్బుధః. యదక్షరం పరంబ్రహ్మ తత్సూత్రమితి ధారయేత్ ॥ ॥ 1 ॥

పునర్జన్మనివృత్యర్థం మోక్షస్యాహర్నిశం స్మరేత్ ।
సూచనాత్సూత్రమిత్యుక్తం సూత్రం నామ పరం పదం ॥ ॥ 2 ॥

తత్సూత్రం విదితం యేన స ముముక్షుః స భిక్షుకః ।
స వేదవిత్సదాచారః స విప్రః పంక్తిపావనః ॥ ॥ 3 ॥

యేన సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ।
తత్సూత్రం ధారయేద్యోగీ యోగవిద్బ్రాహ్మణో యతిః ॥ ॥ 4 ॥

బహిఃసూత్రం త్యజేద్విప్రో యోగవిజ్ఞానతత్పరః ।
బ్రహ్మభావమిదం సూత్రం ధారయేద్యః స ముక్తిభాక్ ॥ ॥ 5 ॥

నాశుచిత్వం న చోచ్ఛిష్టం తస్య సూత్రస్య ధారణాత్ ।
సూత్రమంతర్గతం యేషాం జ్ఞానయజ్ఞోపవీతినాం ॥ ॥ 6 ॥

యే తు సూత్రవిదో లోకే తే చ యజ్ఞోపవీతినః ।
జ్ఞానశిఖినో జ్ఞాననిష్ఠా జ్ఞానయజ్ఞోపవీతినః ।
జ్ఞానమేవ పరం తేషాం పవిత్రం జ్ఞానమీరితం ॥ ॥ 7 ॥

అగ్నేరివ శిఖా నాన్యా యస్య జ్ఞానమయీ శిఖా ।
స శిఖీత్యుచ్యతే విద్వాన్నేతరే కేశధారిణః ॥ ॥ 8 ॥

కర్మణ్యధికృతః యే తు వైదికే లౌకికేఽపి వా ।
బ్రాహ్మణాభాసమాత్రేణ జీవంతే కుక్షిపూరకాః ।
వ్రజంతే నిరయం తే తు పునర్జన్మని జన్మని ॥ ॥ 9 ॥

వామాంసదక్షకంఠ్యంతం బ్రహ్మసూత్రం తు సవ్యతః ।
అంతర్బహిరివాత్యర్థం తత్త్వతంతుసమన్వితం ॥ ॥ 10 ॥

నాభ్యాదిబ్రహ్మరంధ్రాంతప్రమాణం ధారయేత్సుధీః ।
తేభిర్ధార్యమిదం సూత్రం క్రియాంగం తంతునిర్మితం ॥ ॥ 11 ॥

శిఖా జ్ఞానమయీ యస్య ఉపవీతం చ తన్మయం ।
బ్రాహ్మణ్యం సకలం తస్య నేతరేషాం తు కించన ॥ ॥ 12 ॥

ఇదం యజ్ఞోపవీతం తు పరమం యత్పరాయణం ।
విద్వాన్యజ్ఞోపవీతీ సంధారయేద్యః స ముక్తిభాక్ ॥ ॥ 13 ॥

బహిరంతశ్చోపవీతీ విప్రః సంన్యస్తుమర్హతి ।
ఏకయజ్ఞోపవీతీ తు నైవ సంన్యస్తుమర్హతి ॥ ॥ 14 ॥

తస్మాత్సర్వప్రయత్నేన మోక్షాపేక్షీ భవేద్యతిః ।
బహిఃసూత్రం పరిత్యజ్య స్వాంతఃసూత్రం తు ధారయేత్ ॥ ॥ 15 ॥

బహిఃప్రపంచశిఖోపవీతిత్వమనాదృత్య ప్రణవహంసశిఖోపవీతిత్వమవలంబ్య మోక్షసాధనం కుర్యాదిత్యాహ భగవాంఛౌనక ॥

**ఇత్యుపనిషత్**

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి పరబ్రహ్మోపనిషత్సమాప్తః**